


# బైబిలు ఎలా వచ్చింది?

# బైబిలు ఎవరు వ్రాసారు?

- దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది. (2తిమోతి 3:16, 17)
- ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి. (2పేతురు 1:21)
- యెహోవా ఆత్మ నా ద్వారా పలుకుచున్నాడు ఆయన వాక్కు నా నోట ఉన్నది. (2సమూయేలు 23:2)
- మనుష్యజ్ఞానము నేర్పుమాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము. (1కొరింధీ 2:13)
- ***కాబట్టి బైబిలు నందు గల మాటలు దైవ ప్రేరేపితములు. అవి మనుష్యుల ఊహలు, మాటలు కాదు***

# బైబిలు ఎలా వ్రాసారు?

- ప్యాపిరస్ అనే కాగితము లాంటి వాటి మీద




# బైబిలు ఎలా వ్రాసారు?


- చర్మపు చుట్టల మీద



# బైబిలు ఎలా వ్రాసారు?

- మట్టితో చేసిన అచ్చుల మీద






# బైబిలు ప్రతులు ఎక్కడ దొరికాయి?

- సెయింట్ కాథరిన్ చర్చి నందు





# బైబిలు ప్రతులు ఎక్కడ దొరికాయి?


- మృత సముద్రము దగ్గర ఉన్న ఖుమ్రాన్ గుహల నందు






# బైబిలు ప్రతులు ఎక్కడ దొరికాయి?

- మృత సముద్రము దగ్గర ఉన్న ఖుమ్రాన్ గుహల నందు ఇలాంటి పాత్రలో



# బైబిలు ప్రతులు ఎక్కడ దొరికాయి?


- మృత సముద్రము దగ్గర ఉన్న ఖుమ్రాన్ గుహల నందు దొరికిన చర్మపు చుట్టలు






# బైబిలు యొక్క అమరిక


- బైబిలు 66 పుస్తకముల యొక్క సముదాయము
- బైబిలు అనే మాట బిబ్లియా అనే గ్రీకు పదము నుండి వచ్చినది
- బైబిలును సుమారు 40 మంది 1500 సంవత్సరముల పాటు వ్రాసిరి.
- బైబిలులోని 66 పుస్తకములను పాత, క్రొత్త నిబంధన అనే 2 విభాగములుగా చేయటము జరిగినది
- పాత నిబంధన హీబ్రూ బాషలోను, క్రొత్త నిబంధన గ్రీకు బాషలోను వ్రాయబడినవి




=




+



# బైబిలు యొక్క అమరిక

- క్రీ.పూ 2వ శతాబ్దములో పాత నిబంధన లేఖనములు గ్రీకు లోనికి తర్జుమా చేయబడినవి. దేనినే సెప్తువజింట్ వర్షన్ అంటారు.
- రోమన్ బాషలోని అంకెల ప్రకారము LXX అని కూడా పిలుస్తారు
- 72 మంది పండితులు 72 రోజులలో ఈ అనువాదము పూర్తి చేసిరి.
- పాత నిబంధన గ్రంధములో మొత్తము 39 పుస్తకములు కలవు.
- వీటి ఎంపిక క్రీ.శ. 100వ సంవత్సరములో యూదు పండితుల సమావేశములో జరిగినది అని ఒక అవగాహన కలదు
- క్రొత్త నిబంధన గ్రంథములోని పుస్తకముల సంఖ్య 27. వీటిని క్రీ. శ. 50-100 సంవత్సరముల మద్యలో గ్రంధస్థము చేసిరి.
- ఈ 27 పుస్తకములను క్రీ.శ. 367లో అలెగ్జాండ్రియ బిషప్ అతనేషియస్ నిర్ణయించారు.
- ఇవి కాక రోమన్ కాథలిక్ బైబిలు నందు 14 పుస్తకములు అధికముగా ఉండును. వీటిని అపోక్రిప అంటారు.

# బైబిలు యొక్క అమరిక

- బైబిలును అధ్యాయములుగా బిషప్ స్టీఫెన్ ల్యాంగ్టన్ క్రీ.శ 1238 లో విభజించారు
- బైబిలును వచనములుగా రాబర్ట్ స్టీఫెన్స్ క్రీ.శ. 1551 లో విభజించారు
- పూర్వకాల మందు బైబిలును స్కైబ్స్  అనేవారు చేతితో క్రొత్త ప్రతులను వ్రాసేవారు



# బైబిలు పాత నిబంధన పుస్తకములు

| సంఖ్య | పుస్తకము పేరు | సంఖ్య | పుస్తకము పేరు | సంఖ్య | పుస్తకము పేరు | సంఖ్య | పుస్తకము పేరు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆదికాండము | 11 | 1రాజులు | 21 | ప్రసంగి | 31 | ఓబధ్యా |
| 2 | నిర్గమకాండము | 12 | 2రాజులు | 22 | పరమగీతము | 32 | యోనా |
| 3 | లేవీయకాండము | 13 | 1దినవృత్తాంతములు | 23 | యెషయా | 33 | మీకా |
| 4 | సంఖ్యాకాండము | 14 | 2దినవృత్తాంతములు | 24 | యిర్మీయా | 34 | నహూము |
| 5 | ద్వితియోపదేశాకాండము | 15 | ఎజ్రా | 25 | విలాపవాక్యములు | 35 | హబక్కూకు |
| 6 | యెహోషువ | 16 | నెహెమ్యా | 26 | యెహెజ్కేలు | 36 | జెఫన్యా |
| 7 | న్యాయాధిపతులు | 17 | ఎస్తేరు | 27 | దానియేలు | 37 | హగ్గయి |
| 8 | రూతు | 18 | యోబు | 28 | హోషేయ | 38 | జెకర్యా |
| 9 | 1సమూయేలు | 19 | కీర్తనలు | 29 | యోవేలు | 39 | మలాకీ |
| 10 | 2సమూయేలు | 20 | సామెతలు | 30 | ఆమోసు | | |

# బైబిలు క్రొత్త నిబంధన పుస్తకములు

| సంఖ్య | పుస్తకము పేరు | సంఖ్య | పుస్తకము పేరు | సంఖ్య | పుస్తకము పేరు |
|---|---|---|---|---|---|
| 1 | మత్తయి సువార్త | 11 | ఫిలిప్పీయులకు | 21 | 1పేతురు |
| 2 | మార్కు సువార్త | 12 | కొలొస్సయులకు | 22 | 2పేతురు |
| 3 | లూకా సువార్త | 13 | 1దేస్సలోనీకయులకు | 23 | 1యోహాను |
| 4 | యోహాను సువార్త | 14 | 2దేస్సలోనీకయులకు | 24 | 2యోహాను |
| 5 | అపోస్తలుల కార్యములు | 15 | 1తిమోతి | 25 | 3యోహాను |
| 6 | రోమీయులకు | 16 | 2తిమోతి | 26 | యూదా |
| 7 | 1కొరింధీయులకు | 17 | తీతుకు | 27 | ప్రకటన |
| 8 | 2కొరింధీయులకు | 18 | ఫిలేమోనుకు | | |
| 9 | గలతీయులకు | 19 | హెబ్రీయులకు | | |
| 10 | ఎఫెసీయులకు | 20 | యాకోబు | | |

# బైబిలు యొక్క విభజన – పాత నిబంధన

| | |
|---|---|
| ధర్మశాస్త్రము | * ఆదికాండము – ద్వితియోపదేశాకాండము (5) |
| చరిత్ర | * యెహోషువ – ఎస్తేరు (12) |
| జ్ఞానము | * యోబు – పరమగీతము (5) |
| పెద్ద ప్రవక్తలు | * యెషయా – దానియేలు (5) |
| చిన్న ప్రవక్తలు | * హోషేయ – మలాకీ (12) |

# బైబిలు యొక్క విభజన – క్రొత్త నిబంధన

| | |
|---|---|
| సువార్తలు | * మత్తయి – యోహాను (4) |
| చరిత్ర | * అపోస్తలుల కార్యములు (1) |
| పౌలు పత్రికలు | * రోమీయులకు – హెబ్రీయులకు (13) |
| మిగిలిన పత్రికలు | * యాకోబు – యూదా (8) |
| ప్రవచనము | * ప్రకటన (1) |

# బైబిలు – గ్రంథకర్తలు

- రాజులు – దావీదు, సొలోమోను
- పండితులు – మోషే
- ప్రవక్తలు – యెషయా, యిర్మియా, యెహెజ్కేలు, సమూయేలు, నాతాను, గాదు, హోషేయ, యోవేలు, ఓబధ్యా, యోనా, మీకా, నహూము, జెఫన్యా, హగ్గయి, జెకర్యా, మలాకీ
- జాలరులు – పేతురు, యోహాను, యాకోబు
- యుద్ధ వీరుడు – యెహోషువ
- రాజకీయ వేత్తలు – దానియేలు, నెహెమ్యా
- శాస్త్రి – ఎజ్రా
- పశులకాపరి – ఆమోసు
- వ్యవసాయదారుడు – హబక్కూకు
- వేదాంతి – అపోస్తలుడైన పౌలు
- వైద్యుడు – లూకా
- శిష్యులు – యూదా, మార్కు

# బైబిలు సాహిత్య రీతులు

- ఆజ్ఞలు, కట్టడలు, న్యాయవిధులు
- చరిత్ర
- పద్యము, కీర్తనలు
- సామెతలు, జ్ఞానయుక్తమైన సూక్తులు
- సువార్తలు
- పత్రికలు
- దర్శనములు
- ప్రవచనములు
- గద్యము
- ప్రార్ధనలు
- వంశావలులు

# బైబిలు తర్జుమా

- క్రీ.పూ 2వ శతాబ్దములో పాత నిబంధన లేఖనములు గ్రీకు లోనికి తర్జుమా చేయబడినవి. దేనినే సేప్తువజింట్ వర్షన్ అంటారు.
- రోమన్ బాషలోని అంకెల ప్రకారము LXX అని కూడా పిలుస్తారు
- 72 మంది పండితులు 72 రోజులలో ఈ అనువాదము పూర్తి చేసిరి.
- క్రీ.శ. 383లో జేరోమ్ అనే భక్తుడు బైబిలును లాటిన్ బాషలోనికి అనువదించాడు. దీనినే లాటిన్ వల్గేట్  బైబిలు అంటారు



# బైబిలు తర్జుమా

- క్రీ.శ. 1384 లో విక్లిఫ్ బైబిలును ఇంగ్లీషు లోనికి తర్జుమా చేసినాడు.
- దీనిలో మొత్తము 80 పుస్తకములు కలవు. (పాత నిబంధన + క్రొత్త నిబంధన + అపోక్రిప)



# బైబిలు తర్జుమా

- క్రీ.శ. 1522 లో మార్టిన్ లూధర్ క్రొత్త నిబంధన జర్మనీ బాషలో చేసెను



# బైబిలు తర్జుమా

- క్రీ.శ. 1526 లో విలియం టిండెల్ క్రొత్త నిబంధన ఇంగ్లీషులో ముద్రించెను


cxiv.
The Gospell off
Sancte Jhon.
The fyrst Chapter.
IN the begynnynge was that worde/ ād that worde was with god: and god was thatt worde. The same was in the begynnynge wyth god. All thyngs were made by it/ and with out it/ was made noo thige/ that made was. In it was lyfe/ And lyfe was the light of mē/ And the light shyneth i darcknes/ ād darcknes cōprehēded it not.
There was a mā sent from god/ whose name was Jhon. The same cā as a witnes/ to beare witnes of the light/ that all men through hi myght beleve. He was nott that light: but to beare witnes of the light. That was a true light/ whych lighteneth all men that come ito the worlde. He was in the worlde/ ād the worlde by hi was made: and the worlde knewe hym not.
He cā ito his awne/ ād his receaved hi not. vnto as meny as receaved hi/ gave he power to be the sōnes of god: i that they beleved ō his name: which were borne not of bloude nor of the will of the fleshe/ nor yet of the will of men: but of god.
And that worde was made fleshe/ and dwelt amonge vs/ and we sawe the glory off yt/ as the glory off the only begotten sonne off the father/

# బైబిలు తర్జుమా

- క్రీ.శ. 1611 లో కింగ్ జేమ్స్ బైబిలు ఇంగ్లీషులో ముద్రించెను

